క్లుప్తంగా

నేటినుంచి 'ఓపెన్' పరీక్షలు

ములుగు : నేటినుంచి మే 2వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈఓ పాణిని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్‌కు మూడు కేంద్రాలు, ఇంటర్‌కు రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమవెంట హాల్ టికెట్‌తో పాటు ఐడెంటిటీ ప్రూఫ్ తీసుకొని గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

నేటినుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

ఎస్ఎస్ తాడ్వాయి : మండల కేంద్రంలో తాడ్వాయి ట్రెండ్ యూత్ అధ్వర్యంలో ఎంపీఎల్–2 ముత్యాలమ్మ కప్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నేటినుంచి (గురువారం) నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు ఇర్ప సునీల్ తెలిపారు. బుధవారం క్రీడా మైదానంలో ఓపెన్ డ్రా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ మొత్తం 42 జట్లు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బంగారు రమేష్, రాంచందర్, సురేష్, బాలాజీ, వెంకటేష్, అజయ్, శ్రీను, సూర్య, స్వామి, నరేష్ పాల్గొన్నారు.

టిప్పర్ ఢీ.. గేదెల మృతి



ఏటూరునాగారం : మండలంలోని చిన్నబోయినపల్లి ప్రధాన రోడ్డులో టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో ఐదు పాడిగేదెలు బుధవారం మృతి చెందాయి. గ్రామానికి చెందిన జైపాల్, శ్రీను, ఆంజనేయులకు చెందిన పాడిగేదెలు అడవిలో మేతకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా మల్లంపల్లి నుంచి మట్టిలోడ్‌తో వస్తున్న టిప్పర్ లారీ వేగంగా వచ్చి వాటిని ఢీకొట్టింది. దీంతో ఐదు గేదెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు, రైతులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

విజయవంతం చేయండి

గోవిందరావుపేట : ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నేడు(గురువారం) కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హాజరుకానున్నారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సీఐఎస్ఎఫ్ డ్రైవర్ మృతి



అనిల్ సుర్వేషి(ఫైల్)

ఏటూరునాగారం : మండలంలోని జీడివాగు ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సెంట్రల్ ఇండ్రస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్)లో ప్లంబర్, డ్రైవర్‌గా పనిచేస్తున్న అనిల్ సుర్వేషి (35) మృతి చెందాడు. స్థానిక ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు సుర్వేషి ఒడిశా రాష్ట్రంలోని దామన్ గొడి సీఐఎస్ఎఫ్ క్యాంప్‌లో ప్లంబర్, డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడి బంధువుల వివాహం ఉన్నందున 22 బీహెచ్ 3507 ఈ అనే కారులో తన సొంత గ్రామమైన మహారాష్ట్రలోని అమృత్‌పూర్‌కు భార్య అయోధ్య, కొడుకు రాజ్‌వీర్‌లతో ప్రయాణిస్తున్నాడు. ఏటూరునాగారం మీదుగా వెళ్తుండగా జీడివాగు కొమురం భీం నగర్ సమీపంలో అర్ధరాత్రి ఇసుక లారీ ఎదురుగా రాగా దాన్ని తప్పించబోయి చెట్టును ఢీకొన్నాడు. దీంతో వాహనం నడుపుతున్న అనిల్ సుర్వేషి అక్కడికక్కడే మృతి చెందగా భార్య, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

గణపురం : మండలంలోని కుందూరుపల్లి గ్రామానికి చెందిన అల్లం ఐలయ్య(65) ఈ నెల 21న ఇంట్లో భార్యతో గొడవపడి క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పరకాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్సై సాంబమూర్తి కథనం ప్రకారం.. ఇంట్లో జరిగిన గొడవతో ఐలయ్య క్షణికావేశానికి లోనై పురుగుల మందు తాగడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం భూపాలపల్లిలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం పరకాల ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మహిళను కాపాడిన పోలీసులు

కాళేశ్వరం : గోదావరి నదిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు వచ్చిన మహిళను కాళేశ్వరం పోలీసులు కాపాడారు. కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు ఘణపూర్‌కు చెందిన మామిడాల లీల (55) అనారోగ్య కారణాలు, ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురైంది. బుధవారం గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చి నీటిలోతు, వివరాలు అడుగగా అనుమానం వచ్చిన స్థానికులు గమనించి వెంటనే ఎస్సైకి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి హుటాహుటిన ఎస్సైతో పాటు సిబ్బంది చేరుకొని మహిళను కాపాడారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



భవ్య (బైపీసీ 966/1000)



శృతి (ఎంపీసీ 956)



స్ఫూర్తి (ఎంపీసీ 457)



ఐశ్వర్య (బైపీసీ 425)

ములుగు రూరల్ : ములుగు మండలంలోని బండారుపల్లి మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఎస్.శోభరాణి తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో శృతి 956, బైపీసీలో భవ్య 966 సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 457, బైపీసీ గ్రూప్‌లో 425 మార్కులు సాధించారని తెలిపారు.

గోవిందరావుపేటలో..



హన్సిక (ఎంపీసీ 953/1000)



సాక్షిత (బైపీసీ 958/1000)



గోరంట్ల నీరజ్ ఎంపీసీ 456/470



నాగవేణి బైపీసీ 423/440

గోవిందరావుపేట : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో గోవిందరావుపేట జూనియర్ కాలేజి విద్యార్థులు ఎంపీసీ విభాగంలో ప్రథమ స్థానంలో గోరంట్ల నీరజ్‌కు 456 మార్కులు, రెండో సంవత్సరంలో బైపీసీ విభాగంలో ఎండీ సమీరా, ఎండీ షాహనాజ్ మోడల్ జూనియర్ కాలేజీ నుంచి సాక్షిత 958 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మోడల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 953 మార్కులతో హన్సిక, సీఈసీ విభాగంలో 806 మార్కులతో సంగీత మండలంలో ప్రథమస్థానంలో నిలిచారు. చల్వాయి కేజీబీవీ మొదటి సంవత్సరంలో బైపీసీ విభాగంలో ఏదులా నాగవేణి 423 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. వీరిని కళాశాల లెక్చరర్స్ అభినందించారు.

ఎస్ఎస్ తాడ్వాయిలో..



సాత్విక (బైపీసీ, 923)



జట్టి హేమంత్ (ఎంపీసీ, 938)



పాయం మేఘన (ఎంపీసీ, 444)

ఎస్ఎస్ తాడ్వాయి : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులు ప్రతిభ చాటారు. బైపీసీ రెండో సంవత్సరంలో కల్లెబోయిన సాత్విక (923 మార్కులు), ఎంపీసీ విభాగంలో జట్టి హేమంత్ (938 మార్కులు), ఎంపీసీ మొదటి సంవత్సరంలో పాయం మేఘన (444 మార్కులు) సాధించినట్లు తెలిపారు.

ఇంటర్‌లో 87.32 శాతం ఉత్తీర్ణత

వాజేడు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటి 87.32 శాతంతో నిలిచారు. ప్రథమ సంవత్సరంలో 69 మందికి 63 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 76 మంది పరీక్షలు రాయగా 63 మంది ఉత్తీర్ణులయ్యారు. 883 మార్కులతో బైపీసీ విద్యార్థిని చింతల పావని ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో డెక్క ధరణి 464 సాధించింది. బైపీసీకి చెందిన లేగల కీర్తన 381, సీఈసీకి చెందిన అర్వపల్లి సాత్విక 379, హెచ్ఈసీకి చెందిన తాటి అశోక్ 328 సాధించి ఆయా గ్రూపుల్లో టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థి బేగ లవన్ కుమార్ 846, సీఈసీకి చెందిన తోట స్రవంతి 724, హెచ్ఈసీ నుంచి జాడి క్రాంతి కుమార్ 612 మార్కులతో ఆయా గ్రూపు టాపర్లుగా నిలిచారు. మండల పరిధిలోని పూసూరుకు చెందిన జెంబుల నాగజ్యోతి ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో 1000 మార్కులకు గాను 976 మార్కులను సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఎంపీహెచ్‌డబ్ల్యూ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యారు. సీఈసీ ప్రథమ 9 మందికి గాను ఆరుగురు, ద్వితీయ సంవత్సరం నలుగురికి గాను ముగ్గురు ఉత్తీర్ణులయ్యారు.



లేగల కీర్తన '381, బైపీసీ)



చింతల పావని (883, బైపీసీ)



తాటి అశోక్ (328,హెచ్ఈసీ)



సాత్విక (379(,సీఈసీ)



వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల

మంగపేటలో..



మంగపేట: ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మంగపేట : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఎక్కటి సరోజిని శేషారెడ్డి మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగిరేశారు. ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో 98.02 శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ వెంకటయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 112 మందికి 110 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాగా ఎంపీసీ విద్యార్థిని షేక్ సనా 1000 మార్కులకు 967, బైపీసీలో దీగొండ సత్యవర్దన్ 1000కి 958 మార్కులు సాధించి జిల్లా టాపర్లుగా నిలిచారని ఆయన తెలిపారు. వీరితో పాటు బీపీసీలో రైసా అంజూమ్ 948, ఎండీ ఆసిఫ్ హుస్సేన్ 942, నల్ల సంజన 941, ఎండీ సాల్మా 934, కుంభజడల రాజేశ్వరి 915, వేమునూరి సాయికిరణ్ 908, జెజ్జి పూజిత 907, మానుపెల్లి నవదీప్ 904, పసునూరి విల్సన్ 894, శానబోయిన రాహుల్ 902, ఎంపెలి రూపశ్రీ 852, బత్తిని రాజేశ్వరి 843, కోరం రాజేశ్వరి 833 అత్యధిక మార్కులు సాధించారు.



షేక్ సన 967 (ఎంపీసీ)



సత్యవర్దన్ 958 (బైపీసీ)



రైసా అంజూమ్ 948 (బైపీసీ)



ఆసిఫ్ హుస్సేన్ 942 (బైపీసీ)



సంజన 941 (బైపీసీ)



ఇబ్రహిం హఫీరా 453(ఎంపీసీ)

ఫస్ట్ ఇయర్‌లో అదే తీరు



ఎండీ హష్మీ 447(ఎంపీసీ)

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 80 విద్యార్థులు పరీక్షలు రాయగా 68 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో అబ్బాస్ ఇబ్రహిం హఫీరా 470కి 453 మార్కులతో ప్రథమ సంవత్సరంలో టాఫర్‌గా నిలిచింది. ఎండీ హష్మి ఎంపీసీ 447, ఎండీ జాకీర్‌పాషా 430, కసర్ల ధనుష్ 411, బీపీసీలో గద్ద రాజేశ్వరి 399 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులతో విజయకేతనం ఎగురవేసి కళాశాల చరిత్రలోనే జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల నిరంతర అధ్యయనం, పట్టుదల అధ్యాపకుల నాణ్యమైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోతిర్మయి, రేణుకాదేవి, రవీంద్రనాయక్, శ్రీనివాస్, చిరంజీవి, సంతోష్‌కుమార్, లక్ష్మణ్, అనిల్‌కుమార్, రాజు, వైష్ణవి వందన పాల్గొన్నారు.

స్టేట్ రెండో ర్యాంక్ సాధించిన విద్యార్థిని

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన రావుల నీరజ అక్షయకు ఎంపీసీలో 470కి 467 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినట్లు తల్లిదండ్రులు రాజేశ్వరి, రాజేశ్వర్ రావు బుధవారం సాక్షికి తెలిపారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలోనే స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించడం పట్ల తమకెంతో గర్వంగా ఉందన్నారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రభంజనం



లోహిత 914, (ఎంపీహెచ్‌డబ్ల్యూ)



బేబి (908, ఎంపీహెచ్‌డబ్ల్యూ)



శ్రీవ్యశ్రీ 840 (సీఈసీ)



నాగవర్షిని, 460 (ఎంపీహెచ్ డబ్ల్యూ)



సావిత్రి 346 (సీఈసీ)

వెంకటాపురం(కె) : ఇంటర్మీడియట్ ఫలితాల్లో వెంకటాపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరిచారు. ఇంటర్ సెకండియర్‌లో లోహిత 914/1000 ఎంపీహెచ్‌డబ్ల్యూ, బేబీ 908/1000 ఎంపీహెచ్‌డబ్ల్యూ, శ్రీవ్యశ్రీ 840/1000 సీఈసీ, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో నాగవర్షిని 460/500 ఎంపీహెచ్ డబ్ల్యూ, నాగశ్రీ 447/500 ఎంపీహెచ్‌డబ్ల్యూ, సావిత్రి 346/500 సీఈసీలో మార్కులు సాధించి తమ ప్రతిభను కనపరిచారు.

ఏటూరునాగారంలో..



పి. శ్రుతి (898, బైపీసీ)

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని ఆకుల వారి గణపురం ఆశ్రమ గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల్లో బాలికలు అధిక ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర తెలిపారు. మొదటి సంవత్సరం 70 శాతం, రెండో సంవత్సరం జనరల్ గ్రూపులలో 88శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఒకేషనల్, రెండో సంవత్సరం ఒకేషనల్ వరుసగా 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం బైపీసీలో శ్రీజ, ఎంపీసీలో అనుమ నిఖిత, సీఈసీలో సౌజన్య, రెండో సంవత్సరం బైపీసీలో బోడ శైలజ, ఎంపీసీలో వి ప్రవళిక, సీఈసీలో భూక్య కావేరీలు టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. తెలంగాణ గిరిజన గురుకుల బాలుర ఇంటర్ ఫలితాల్లో జి. వీరన్న బైపీసీలో 900ల మార్కులు, ఎంపీసీలో అనిత 896, హెచ్ఈసీలో నాగ చైతన్య 891, ఏటీ ద్వితీయ సంవత్సరంలో 931 మార్కులను సాయి తేజ సాధించారని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బైపీసీలో 898 మార్కులు, పి. శృతి కళాశాల టాపర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ భగవద్గీత తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కీర్తన 443 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కస్తూర్బాగాంధీ పాఠశాలలో 34 మంది ద్వితీయ సంవత్సరంలో పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణత సాధించారని, ప్రథమ సంవత్సరంలో 11 మందికి 10 మంది ఉత్తీర్ణత పొందినట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు.

అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

- కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి



ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ వివరిస్తున్న డీఎస్పీ

కాళేశ్వరం : అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరం ఎస్సై భవానిసేన్‌తో కలిసి కాళేశ్వరం బార్డర్ చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాల తనిఖీ చేశారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి సరిహద్దులోని కాళేశ్వరం బార్డర్ చెక్‌పోస్టు మీదుగా నిత్యం తరలిపోతున్న వాహనాలను పోలీసులు తనిఖీలు చేపట్టారు. విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు విధుల పట్ల నిబద్ధతో ఉండాలని తెలిపారు. రాత్రి పగలు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, డబ్బు, మద్యం, మత్తుపదార్థాలు, ఆయుధాలు తరలిపోకుండా కట్టడి చేయాలని వారికి సూచించారు. అనంతరం పోలీసుస్టేషన్‌లో ఆటోడ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ మాట్లాడుతే.. ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోలకు అన్ని రకాల ఒరిజినల్ కాగితాలు ఉండాలన్నారు. గ్రామాలు, వీదుల్లో కొత్త వ్యక్తులు కనిపించిన, తారసపడ్డ వివరాలు అందించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించద్దన్నారు.

నగదు పట్టివేత

రేగొండ : ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.1.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు రెండో ఎస్సై శ్రీలత తెలిపారు. భూపాలపల్లి మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన ఎండిగా మోహన్‌రావు అనే వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నగదును సీజ్ చేసి రిటర్నింగ్ ఆఫీసర్‌కి అప్పగించారు.

ప్రేమించి.. పెళ్లికి నిరాకరించి

- మండపంలో నిలిచిన వివాహం
- న్యాయం చేయాలని బాధితురాలు వేడుకోలు

చిట్యాల : కొద్ది గంటల్లో జరగాల్సిన పెళ్లి బాధిత యువతి రంగప్రవేశంతో నిలిచిపోయింది. ఆమె తెలిపిన విరాలు.. వరంగల్ జిల్లా దేశాయిపేటకు చెందిన మునుగొండ ప్రశాంత్ తనను నాలుగేళ్లుగా ప్రేమిస్తున్నానని నమ్మించి సహజీవనం చేసి పెళ్లి చేసుకోకుండా తప్పించుకోని తిరుగుతున్నాడని తెలిపింది. కాగా వరుడు మరో యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలియడంతో అతనిపై వరంగల్ జిల్లా సంగెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైందని వివరించింది. కాగా బుధవారం చిట్యాల మండలంలోని జూకల్ గ్రామ శివారులోని ఓఫంక్షన్ హాల్లో ముచినిపర్తి గ్రామానికి చెందిన యువతితో పెళ్లి జరుగుతుందని తెలుసుకుని బాధితురాలు స్థానిక పోలీసులను ఆశ్రయింది. దీంతో ఫంక్షన్ హాల్ వద్ద ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణలు చోటు చేసుకోవడంతో పోలీసులు చిట్యాల పోలీస్ స్టేషన్‌కు తీసుక వచ్చి అక్కడి నుంచి వరుడిని సంగెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలి



రేగొండ : మాట్లాడుతున్న రాజమౌళి

రేగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర నాయకుడు నాగపూరి రాజమౌళి గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి మోదీకి కానుకగా ఇవ్వలన్నారు. అలాగే గురువారం జరిగే నామినేషన్ కార్యక్రమంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాంతాల సరోత్తం రెడ్డి, మేతుకుపల్లి బుచ్చిరెడ్డి, మండల నాయకులు కొడగాని రాకేష్, బండి శ్రీను, నల్ల రమేష్, బానోత్ రాజేందర్, మంచిక సత్యం, నీటూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు'

కాటారం : ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ప్రకటించిన బీజేపీకే పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ మంథని నియోజకవర్గ ప్రచార కమిటీ సభ్యులు బెల్లంపల్లి సురేశ్, కాటారం మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి మాదిగ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలు, మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయని ఆలోచన చేసిన మంద కృష్ణమాదిగ అందుకు సానుకూలంగా ఉన్న బీజేపీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కానీ కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం జాతి పేరు, ఎమ్మార్పీఎస్ పేరు చెప్పుకొని పబ్బం గడపడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించుకున్నారని ఆరోపించారు. ఇందుకు బాధ్యుడైన ఎమ్మార్పీఎస్ సబ్ డివిజన్ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న చంద్రగిరి అశోక్‌ను మందకృష్ణమాదిగ ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. చంద్రగిరి అశోక్‌కు ఎమ్మార్పీఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని సంఘం పేరిట ఎలాంటి ప్రకటనలు చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు కాటారం సబ్ డివిజన్‌లోని ఐదు మండలాల మాదిగ, మాదిగ ఉపకులాల మద్దతు బీజేపీ అభ్యర్థికే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆత్మూరి సారయ్య పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు'



మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్, పుట్ట మధు

కాటారం(మహదేవపూర్) : ఆచరణ సాధ్యం కానీ, అమలుకు నోచుకోని హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలో మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలిసి కొప్పుల ఈశ్వర్ బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకొని అసత్య ప్రచారాలు, అబద్దాల హామీలు ఇస్తుందన్నారు. ఈ ప్రాంత వాసిగా ఇక్కడి ప్రజల బాగోగులు, కష్ట సుఖాలు తనకు చాలా తెలుసన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే పార్లమెంట్‌లో ఈ ప్రాంత ప్రజల గొంతుకనై సమస్యలపై పోరాడుతానని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



కూలీలతో మాట్లాడుతున్న వసుమతి

మల్హర్ : మండలంలోని కొండపేట, రుద్రారం గ్రామాల్లోని చెరువుల్లో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న ఫిష్ బ్రీడింగ్ పనులను అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీతో అడిషనల్ డీఆర్‌డీఓ మాట్లాడారు. కొలతల ప్రకారం పని చేస్తే ఒక్కొక్కరికి రోజుకు రూ.300 చెల్లించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అన్ని పని ప్రదేశాలల్లో కూలీలకు తాగునీరు, పందిరి, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరీష్, ఈసీ మంగీలాల్, టెక్నికల్ అసిస్టెంట్స్ రమేష్, శైలజ, పంచాయతీ కార్యదర్శులు చరణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి



ప్రశంసపత్రాలు, మెడల్స్ ఇస్తున్న రాధిక

మల్హర్ : మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని మహదేవపూర్ సీడీపీఓ రాధిక అన్నారు. మండలంలోని పెద్దతూండ్ల(నారాయణపల్లి)–3 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నైపుణ్యత కనబరిచిన పిల్లలకు ప్రశంస పత్రాలు, మెడల్స్ బహుకరించారు. అనంతరం సామూహిక అన్నప్రసాన, అక్షరాభ్యాసం, సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సరస్వతి, అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, సౌజన్య, రమాదేవి, భారతి, ఆయా, తల్లులతో పాటు తదితరులు పాల్గొన్నారు.


తాగునీటి ఎద్దడిని నివారించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ లావణ్య

భూపాలపల్లి రూరల్ : మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీపీ మందల లావణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారుల నుంచిఅభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పారిశుద్ధ్య పనులు, తదితర పనులను చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఇగ్బాల్ హుస్సేన్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



టేకుమట్ల : మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బట్టల విక్రమ్, తోడేటి రాములు, ఆకినపల్లి మహేందర్, తోడేటి రాములు, సంపంగి విష్ణువర్ధన్, బట్టల సాయిలు, జీడి సదయ్య, భద్రయ్య, కట్ల రమేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి రవి, సీనియర్ నాయకులు బీనవేని రమేష్, తదితరులు ఉన్నారు